# ముఖ హాజరుపై ఉద్యోగుల్లో గందరగోళం..!

(తరువాయి)

**ఓడీ విధానంలో హాజరు:** అత్యవసర సమయాలల్లో కార్యాలయ పనుల మీద ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఓడీ(ఆన్‌డ్యూటీ) విధానంలో హాజరు వేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వపరమైన పని చేసే సమయాలను కోర్డులు, జిల్లా ఉన్నతాధికారుల సమావేశాలు, రాష్ట్రస్థాయి అధికారుల సమావేశాలు, మంత్రుల సభలకు హాజరైన సమయాలలో ఓడీ విధానంలో కూడా హాజరు వేసే నిబంధనలను ప్రభుత్వం పరిగణంలోని తీసుకు వచ్చింది.. ఉదయం ముఖ హాజరు వేసిన తరువాత సాయంత్రం సమయంలో ఐదున్నర గంటలకు హాజరు వేయకుండా ఇంటికి వెళ్లిపోతే సంబందిత అధికారులు, సిబ్బంది ఒకపూట మాత్రమే విదులు నిర్వహించారని ఆన్‌లైన్‌లో రికార్డు నమోదు అవుతుంది..

**ఉదయానికే కార్యాలయాలు కళకళ:**
వివిద శాఖల ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి ముఖ హాజరు తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు రావడంతో అదికారులు, సిబ్బంది ఉదయం తొమ్మిదిన్నర గంటలకే కార్యాలయాలకు చేరుకుంటుండడంతో కార్యాలయాలన్నీ కళకళలాడుతున్నాయి.. ప్రతి రోజు ఉదయం 10,30 గంటల తరువాత తాపీగా కార్యాలయంకు చేరుకుని నాలుగు కబుర్లు చెప్పుకుని ప్రశాంతంగా మధ్యాహ్నం 12 గంటలకు రికార్డులల్లో సంతకాలు పెడుతూ విదులు నిర్వహించే అధికారులు హుటాహుటిన కార్యాలయాలకు చేరుకుని ఫోన్ తీసి ముఖహాజరు వేస్తుండడంతో పది గంటలకు కార్యాలయాలు చేరుకుంటున్న ప్రజలకు అర్థం కాక ఏమి జరుగుతోందో తెలియక తికమక పెడుతున్నారు.. కానీ అధికారులుమాత్రం ఇది ఎక్కడి తలనొప్పి అని గునగుంటూ ముఖ హాజరు వేస్తున్నారు..

**సాంకేతిక సమస్య:**
ముఖహాజరు తప్పనిసరి కావడంతో తొమ్మిదిన్నర గంటలకే ప్రభుత్వ అధికారులు కార్యాలయాలకు చేరుకుంటున్నారు.. అయితే సాంకేతిక సమస్య కారణంతో యాప్ పనిచేయకపోతే అధికారులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది.. సాంకేతిక సమస్య రాకుండా ముఖ హాజరు అయ్యేందుకు అధికారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.. సమయానికి కార్యాలయం చేరుకుని సాంకేతిక సమస్య కారణంగా ముఖ హాజరు ఇవ్వకపోతే ఆరోజు విధులు నిర్వహించిన రికార్డు అవ్వదని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగలపై కక్ష పూర్వకంగా వ్యవహరిస్తూ ముఖ హాజరును తప్పనిసరి చేస్తున్నారని ప్రభుత్వ అధికారులను ఇబ్బందులకు గురి చేయడం ప్రభుత్వానికి ఏ మాత్రం తగదని ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వెల్లబుచ్చుకుంటున్నారు..

## సారో.. పీహెచ్‌సీ సేవలైనా అందించండి

**(తరువాయి)** ఏకైక ప్రభుత్వ వైద్యశాల శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాల.అయితే దీనిలోను వైద్యులు సక్రమంగా వైద్యం అందించకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారు.ఆర్ఎంపీలు,పీఎంపీలు కొన్నేళ్లుగా ప్రజలను వారికొచ్చిన వైద్యంతో దోచుకోవడం తెలిసిందే.దీనికి తోడు లక్షల రూపాయల్లో ప్రజా ధనాన్ని వేతనాలుగా తీసుకుంటున్నా ప్రభుత్వ వైద్యులు సైతం అదనపు సంపాదన కోసం ప్రైవే ట్ క్లినిక్‌లు తెరిచి మెడికల్ షాపులు,ల్యాబ్‌లతో కుమ్మక్కై పేద ప్రజలను జలగల్లా పీల్చేస్తున్నారు.ఇదేంటని ప్రశ్నించే వారు లేకపోవడంతో పేదలపాలిట వైద్యం అందనిద్రాక్షగా మారింది.అప్పులు చేసి వైద్యం చేయించుకోవాలి లేదంటే ప్రాణాలు కోల్పోవాలని ప్రజలు వాపోతున్నా పట్టించుకునే నాధుడే లేరు.ఇప్పటికైనా బేతంచెర్ల వైద్యశాలలోని సిబ్బందిని కనీసం పీహెచ్‌సీ సేవలనైనా సక్రమంగా అందించేలా చూసేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పనులు లేక ఏఒక్కరు వలసలు వెళ్లకూడదు



**క్రిష్ణగిరి,జనవరి19,ప్రభాతవార్త :** పనులు లేక ఏ ఒక్కరు వలసలు వెళ్లకూడదని డ్వామా పి.డి అమర్నానాథరెడ్డి అన్నారు.గు రువారం మండల పరిదిలోని గుడెంపాడు గ్రామంలో జరుగుచున్న ఉపాది పనులను ఆయ న పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ వలసలను నివారించాల న్నారు. ఒక్కరు కూడ వలసలు వెళ్లకూడదని అన్నారు.కూలీలకు సకాలంలో కూలీ డబ్బులు అందుచున్నాయా లేద అని కూలీలను అడిగి తెలుసుకున్నారు.పనులు జరిగేటప్పుడు కూలీల కు నీటిని ఎండకు టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు.కూలీ పనుల్లో రిజష్టర్‌ను సక్రమంగా మెయిన్‌టెయిన్ చేయాలన్నారు.పనుల్లో ఏమైనా అవకతవకలు జరిగిచే చర్యలు తప్పవన్నా రు.ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఈ పనుల కార్యక్రమంలో ఉపాది ఏ.పి.ఓ అబ్దుల్ షకూర్,ఉపాది సిబ్బంది పాల్గోన్నారు.

## ప్రజలు 104సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**చిప్పగిరి,జనవరి 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 104సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు పార్వతి అన్నారు. గురువారం మండల పరిధిలోని బంటనహాలు గ్రామంలో 104సేవలను చిప్పగిరి ప్రభుత్వ వైద్యురాలు పార్వతి నిర్వహించారు. గ్రామప్రజల,గర్భిణిస్త్రీల ఆరోగ్యాన్ని పరిశీలించారు. గ్రామంలో గర్భిణి స్త్రీలకు డాక్టర్ పార్వతి బిపి,షుగర్ చెక్ చేసి ఐరన్,కాల్షియం మాత్రలు,సిరప్‌లను అందచేశారు. ప్రభుత్వం గర్భిణిస్త్రీలు కాన్పు సమయంలో రక్తహీనతతో భాదపడకుండా వారికి అన్నివిధాల సేవలను అందించడం కోసం 104సేవలు ఏర్పాటు చేసి చికిత్సలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైఎస్సా ర్‌క్లినిక్ ఇంచార్జ సతీష్ నాయక్,ఏఎన్ఎం పార్వతి,ఆశావర్కర్ సంధ్యలు పాల్గొన్నారు.

## ఈనెల 22 నుంచి ఒపెన్‌స్కూల్ పరీక్షలు

**నంద్యాల విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** ఒపెన్ స్కూల్ పరీక్షలు ఈనెల 22న జరుగుతాయి. ఎపీ సార్వత్రిక విద్యాపీఠం (ఒపెన్‌స్కూల్)ద్వారా హెల్త్ అండ్ ఫ్యామిలీ వేలే ్ఫర్ డిపార్టుమెంటు అశా వర్కర్ల కొరకు ఒపెన్ బేసిక్ ఎద్యూకేషన్ (ఒబిఈ) ప్రొగ్రాం నిర్వహించడం జరిగింది. వీరికి ఒపెన్‌స్కూల్‌లో బేసిక్ ఎద్యూకేషన్ సంబంధించి పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం అదేశాలు జారీచేసిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ గురువారం తెలిపారు. ఒబిఈ లెవెల్-ఏ (మూడవ తరగతి) ఒబిఈ లెవల్-బి (5వ తరగతి) ఒబిఈ లెవెల్-సి (8వ తరగతి) పరీక్షలు ఈనెల 22వ తేదిన ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహించబడును, లెవెల్-ఏ, బి లో తెలుగు, ఎన్విరాల్‌మెంటల్‌సైన్స్, మేథమేటిక్స్, ఇంగ్లీషు పరీక్షలుంటాయి. లెవెల్-సిలో ఉదయం తెలుగు, ఇంగ్లీషు,లెక్కలు, సాయంత్రం 2 గంటల నుంచి 4 గంటల వరుకు జనరల్ సైన్స్, సోషల్ స్టడిస్ నిర్వహిస్తున్నామని సంబంధిత అభ్యర్థులు ఈపరీక్ష టైంటెబుల్ ప్రకారం హాజరుకావాలని ఆమె అదేశించారు.

## సి ఎఫ్ ఎం ఎస్ లింకుపై పెన్షన్‌దారులు అందోళన చెద్దవద్దు

**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** సి ఎఫ్ ఎం ఎస్ అధార్ లింకుచేయడంపై పెన్షన్ దారులు ఏవిధమైన అందోళన చెద్దవద్దని అసిస్టెంటు ట్రెజరీ అధికారి రఘువీర్ తెలిపారు.ఈసందర ్బంగా ఆయన మాటా ్లడుతూ ఇటీవల పెన్షన్ దారులు సి ఎఫ్ ఎం ఎస్ లింకు చేసుకుంటే పెన్షన్ అగిపోతుందని అందోళన చెంది లింకు చేసుకోవడానికి జంకుతున్నారని దీనికి పెన్షన్‌కు ఏమాత్రం సంబంధం లేదని ఈ అధార్ లింక్ వల్ల పెన్షన్ దారులకు అన్నివిధాల ప్రయోజనాలు ఉంటాయని పెన్షన్‌కు సంబంధించిన అన్ని అంశాలు (ఇన్‌కంటాక్స్ అప్‌డేట్) తదితర అన్ని వివరాలు ప్రతిపెన్షన్ దారుకు తెలుస్తాయని ఆయన తెలిపారు.



## రైతులు పంట నమోదు చేసుకోవాలని

**జూపాడుబంగా,జనవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బన్నూరు గ్రామంలోని రైతు భరోసా కేం ద్రాన్ని వ్యవసాయ సహాయకులు వాణి సంధర్శించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పంట పొలాలను పరిశీలించి ప్రతి రైతు తాను వేసిన పంటను తప్పని సరిగా నమోదు చేయాలని తెలిపారు.అలాగే ఆర్.బి.కె.నందు ఈకెవైసి చేయించుకోవాలని అప్పుడే ప్రభుత్వం ఇచ్చే పథకాలు పొంద గలరన్నారు. అనంతరం మొక్కజొన్న పొలంలో రైతులకు పొలం బడి నిర్వహించి పలు సలహాలు సూచనలు చేశారు.



## ఎస్‌బీఐ రుణ సమాధాను పథకాన్ని సద్వినియోగం చేసుకోండి




**బేతంచెర్ల,జనవరి19,ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న రుణ సమాధాను పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు గురువారం కోరారు.ఈ నెల 19వ తేది నుండి 31వ తేది వరకు రూ.20లక్షలలోపు రుణాలు ఉన్న ఖాతాదారులు వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకోవచ్చని ఆయన అన్నారు.దీని పై రీజనల్ మేనేజర్లు శ్రీనివాసులు,చంద్రసేడ్‌లు ఖాతాదారులకు అవగాహన కల్పించడం జరిగింది.కొందరు ఖాతాదారుల మొండి బకాయిలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగింది.బ్రాంచ్ పరిధిలోని రూ.739కోట్లకు సంబంధించిన మొండి బకాయిలకు సంబంధించి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మేనేజర్ తెలిపారు.దీనిని ఖాతాదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపిడివో

**పత్తికొండ,జనవరి19,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని 3,4 సచివాలయాలను ఎంపిడివో పార్థసారథి గురువారం తనిఖీ చేశారు.అలాగే ఎంపిడివో తన ఆధార్ కార్డులోని పేరును సచివాలయంలో సరి చేసుకున్నారు.15 సంవత్స రాలలోని పిల్లలు,ఇంటి చిరునామా,మొబైల్ నంబర్ మార్పు,ఫోటోలో మార్పులతోపాటు వేలిముద్రలు అప్‌లోడ్ చేసుకోవాలని సచివాలయ కేంద్రాలలో ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అనంతరం ఎంపిడివో సచివాలయ పరిధిలోని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ప్రజాకవి వేమన జయంతి



**పత్తికొండ,జనవరి19,ప్రభాతవార్త:** పత్తికొండ గ్రంథాలయ శాఖలో ప్రజాకవి వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రంథాలయాధికారి రామ్‌కుమార్,చిన్నహుల్తి గ్రామ మాజీ సర్పంచ్ ఉలితన్నలు వేమన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు వేమన అన్నారు.మూఢనమ్మకాలను నమ్మవద్దని వేమన చెప్పారని ఆయనను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు పోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠకులు శ్రీనివాసులు,పవన్,సురేష్,ప్రతాప్,నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెవి, ముక్కు,కన్ను,గొంతు వ్యాధులపై ఆశలకు శిక్షణ కార్యక్రమం

**దేవనకొండ జనవరి 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని ఆశలకు శిక్షణ కార్యక్రమం పత్తికొండ డీఎమ్‌హెచ్ఓ రాఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో చెవి,ముక్కు,కన్ను,గొంతు వ్యాధులపై శిక్షణ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆశలకు పలు వ్యాదులపై వివరించారు.ఈకార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆస్పరి సాయిబాబా,సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య,సూపర్‌వైజర్స్ ఉమదేవి,హనుమంతమ్మ,ఆశలు పాల్గొన్నారు.

## క్రీడాలు మానసిక ఉల్లాసిస్తాయి



**గోనెగండ్ల జనవరి 19 ప్రభాతవార్త :** క్రీడాలు క్రీడాకారులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని గోనెగండ్ల మండల టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యానాయుడు అన్నారు. గత ఐదు రోజులుగా తిప్పనూరు గ్రామంలో మాజీ మంత్రి దివంగత నేత బీవీ మోహన్‌రెడ్డి స్మారకార్థం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో దాదాపు 25 జట్లు పాల్గొన్నాయి.గురువారం విజేతలకు టీడీపీ నాయకులు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి రూ.10వేలు గువ్వలదొడ్డి గ్రామం,రెండవ బహుమతి రూ.5వేలు తిప్పనూరు గ్రామంలోని జట్లు గెలుచుకున్నాయి.గ్రామీణ ప్రాంతాలలో పండుగలకు క్రీడలను ఏర్పాటు చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో కౌలుట్ల,మద్దిలేట్టి,దస్తగిరి,జయన్న,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయ నిర్మాణానికి కొలతలు

**డివేముల,, జనవరి19, ప్రభాతవార్త ;** మండలకేంద్రంలోని గడివేములలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం నిర్మాణానికి గువారంనాడు కొలతలు వేశారు. గడివేములలోని కొర్రపోలూరు రస్తాలో ఎస్పీవైరెడ్డి మినరల్ వాటర్ పాల ంటు పక్కన నూతనంగా గ్రంథాలయ భవనంను రూ.13.13 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. త్వరలోనే నిర్మాణం పనులు చేపడతామన్నారు.



## పూడిచెర్లలో సి.పి.ఐ జెండా ఆవిష్కరణ

**క్రిష్ణగిరి,జనవరి19,ప్రభాతవార్త :** మండల పరిదిలోని పూడిచెర్ల గ్రామంలో సి.పి.ఐ జెండాను సి.పి.ఐ నాయకులు ప్రారంభో త్స వం చేశారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ పోదవాడి తరుపున వారి హక్కులు కోసం ఏరాడే ఏకైక పార్టిలు కమ్యూనిష్టులు అన్నారు. పేదవాడికి భూమి కోసం, భుక్తి కోసం పోరాడి పేదొడికి అన్నం వెలుతుంది అంటే అదే కమ్యూనిష్టల పోరాట ఫలితమే అన్నారు.నేడు అధికారంలో ఉన్న పార్టీలు కార్పోరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ పంచభూతాలను ఆక్రమిస్తు న్నాయన్నారు. మనది రైతాంగానికి ఉన్న భూమికి ప్రాజెక్టులు కట్టి నీటి వసతులను కల్పించాలన్నారు.ప్రతి వారికి త్రాగునీటి వసతి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు నబిరసూల్,బోయ బొంతిరాళ్ల సర్పంచు రవిమెహాన్, కటారుకొండ సర్పంచు లెనిన్‌బాబు, కటారుకొండ చిన్నరంగన్న, పూడిచెర్ల చెన్నయ్య తదితరులు పాల్గోన్నారు.




## ఫాదర్ స్పెషల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

– ఇంచార్జ్ ఎంపిడిఓ సుధాకర్ రాజు,ఈఓపిఆర్‌డి సంజన్న



**చిప్పగిరి,జనవరి 19,ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాలలో నిర్వహించే ఆధార్ స్పెషల్ క్యాంపులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఇంచార్జ ఎంపిడిఓ సుధాకర్ రాజు,ఈఓపిఆర్‌డి సంజన్నలు తెలిపారు. గురువారం చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి నాగభూషణం ఆద్వర్యంలో నిర్వహించిన ఆధార్ ప్రత్యేక క్యాంపును మండల అధికారులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన చిప్పగిరిలో ఈ నెల 20,21వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాలకు ఆయా గ్రామాల సచివాలయ కేంద్రాల్లో కూడా ఆధార్ కా ్యంపెనింగ్ నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధారాల్లో సమస్యలు,మరియు ఫోన్‌నంబర్ అనుసంధానం మరియు అడ్రస్ మార్పుచేర్పులు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ పవన్,రెవెన్యూ కార్యదర్శి వీరన్న,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

## పప్పుశనగ రైతులకు న్యాయం చేయండి



**మద్దికెర,జనవరి 19,ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా భారీగా నష్టపోయిన పప్పుశనగ రైతులకు ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్‌లు డిమాండ్ చేశారు. గురువారం మద్దికెర గ్రామ పొలాల్లో పప్పు శనగ పంటను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పెరవలి,అగ్రహారం,యడవలి,మద్దికెర గ్రామాల్లో తమ బృందం పర్యటించి అక్కడున్న రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. మద్దికెర మండలంలో 22వేల ఎకరాలు పప్పుశనగ,8,500 ఎకరాల్లో పత్తి,6వేల ఎకరాలు కంది,3ఎకరాలు ఉల్లిగడ్డ పంటలను సాగు చేశారని అకాల వర్షాల వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్,రైతు గోపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**కర్నూలు రూరల్,జనవరి 19,ప్రభాతవార్త :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని



పెంపొందిస్తాయని కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వర అన్నారు. మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపిపి డి వెంకటేశ్వర మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. గెలిచినప్పుడు పొంగిపోకుండ ఓడినప్పుడు కుంగిపోకుండ ఆటను ఆటలా ఆడాలన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. టోర్నమెంట్‌లో 38జట్లు పాల్గొనగా మొదటి బహుమతిని రూ.20,016లు ఉల్చాల గ్రామానికి చెందిన విఎస్ యూత్ టీం,రెండో బహుమతి రూ.10,016లు సి బెళగల్ గ్రామం గెలుపొందారు. ఈ బహుమతులను మండల ఎంపిపి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,సుధాకర్,గొర్లసొసైటీ ప్రెసిడెంట్ గోకారి,కలాంభాష తదితరులున్నారు.

## కానిస్టేబుల్ మోడల్ ఎగ్జామ్ నిర్వహణ



**మద్దికెర,జనవరి 19,ప్రభాతవార్త :** స్థానిక బాయ్స్ హైస్కూల్‌లో కానిస్టేబుల్‌కు అప్లై చేసిన అభ్యర్థులకు మద్దికెర ఆపద్బాంధవ సేవా సమితి ఆద్వర్యంలో మోడల్ ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జామ్‌లో దాదాపుగా 60మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అగస్టిన్,మండల ఎంఈఓ రంగస్వామి, ఆపద్బాంధవ సేవాసమితి అధ్యక్ష,కార్యదర్శులు చొక్కా సునీల్, కడవల రవి,నరేష్,శ్రీకాంత్,రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22న ఎగ్జామ్ రాయబోయే కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ మోడల్ ఎగ్జామ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథం నేడు కర్నూలుకు రాక

**తుగ్గలి,జనవరి 19,ప్రభాతవార్త :** మఎహజన సోషలిస్ట్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కె విశ్వనాథం నేడు కర్నూలుకు వస్తున్నారని ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్‌లోని మీటింగ్ హాల్ నందు ఎంఎస్‌పి జిల్లా నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో మహాజన సోషలిస్ట్ పార్టీ బలోపేతానికి కృషి చేసే దిశగా దిశానిర్దేశం చేయ డం జరుగుతుందని తెలిపారు. కావున ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు సమావేశానికి పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కప్పట్రాళ్ల గ్రామాన్ని సందర్శించిన సెబ్ అడిషనల్ ఎస్పీ

**దేవనకొండ జనవరి 19 ప్రభాతవార్త** : మండల పరిదిలోని ఫ్యాక్షన్ గ్రామమైన కప్పట్రాళ్ల ను గురువారం కర్నూలు జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణకాంత్ పాటిల్ సందర్శించారు.ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు.ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ రూరల్ సీఐ రామకృష్ణరెడ్డి, దేవనకొండ ఎస్ఐ భూపాలుడు,పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విద్యుత్ లైన్ఇన్స్పెక్టర్ మృతి



**గోనెగండ్ల జనవరి 19 ప్రభాతవార్త** : గోనెగండ్ల మండల విద్యుత్ లైన్ఇన్స్ పెక్టర్ బోయ ఓబులేష్(47) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విద్యుత్ శాఖ ఏడీ రాఘవేంద్ర,ఏఈ సుధాకర్‌రావు అందించిన సమాచారం మేరకు గత కొన్ని రోజులుగా ఓబులేష్ అనారోగ్యంతో బాధపడుతుండేవాడు.పలు పట్టణాలలోని ఆసుపత్రులలో వైద్య చికిత్సలు చేయించినప్పటికి వ్యాధి నయం కాలేదు.గత నాలుగు రోజులుగా బాధ మరింత తీవ్రమైంది.గురువారం కర్నూలులోని తన స్వంత ఇంట్లో వ్యాధి లక్షణాలతో బాధపడుతూ మృతి చెందాడు.మృతుని కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతునికి భార్య లక్ష్మి ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.దహనసంస్కారాలకు విద్యుత్ శాఖ సిబ్బంది తరుపున రూ.25000అందజేసినట్లు తెలిపారు.

## కోడుమూరులో ఆక్రమణలకు గురవుతున్న స్థలాలపై జరిగే రీ సర్వేకి సహకరించండి



**కోడుమూరు,జనవరి 19, ప్రభాతవార్త** : కోడుమూరు పట్టణంలో ప్రభుత్వ భూములకు సంబంధించిన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటిపై పూర్తి స్థాయిలో జరిపే రీ సర్వేకు సహకరించాలని కోడుమూరు జడ్పీటీసీ సభ్యుడు బరుసు రఘునాథరెడ్డి కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న భూరక్షణ పథకంపై జరుపుతున్న సర్వే పనులను కోడుమూరులో కూడా ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన స్థలాలపై పకడ్బంధిగా రీ సర్వే పనులను మొదలుపెట్టిస్తామన్నారు. ఇప్పటికే మండలంలో ఆయా గ్రామాలలో రెవెన్యూ అధికారులు రిసర్వే పనులను ముమ్మరం చేస్తున్నారన్నారు. ఇందులో భాగమే కోడుమూరు పట్టణంలో 103, 110 సర్వే నెంబర్ల కింద ఉన్న ప్రభుత్వ స్థలాలు నేడు ఆక్రమణలకు గురవుతున్నాయని, వీటిని పరిరక్షించేందుకు ప్రభుత్వం వాటిని క్రమబద్ధీకరణ చేసే కార్యక్రమాన్ని చేపట్టుతుందన్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన భాద్యత అందరిపై ఉందని, వాటిని స్వాహ చేయాలనుకోవడం సమంజసం కాదని, ఈ భూములపై ప్రభుత్వం చేపడుతున్న భూరక్షణ సర్వేకు అందరూ సహకరించాలన్నారు.

## ఉపాధిల్లో కూలీల సంఖ్యను పెంచండి



**గడివేముల, జనవరి19, ప్రభాతవార్త ;** ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని గురువారంనాడు ఉపాధిహామీ పీడీ రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పీడీ రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ కచ్చితంగా రోజుకు నాలుగు గంటలు పనిచేయాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు పని చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకటరమణ, ఈసీ సునీల్‌గవాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్ శంకరయ్య పాల్గొన్నారు.

## ఏపీజీబీలో జీరో అకౌంట్ స్పెషల్ డ్రైవ్



**గడివేముల, జనవరి19, ప్రభాతవార్త ;** స్థానిక ఏపీజీబీ గడివేములలో గురువారం నాడు జీరో అకౌంట్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు బ్యాంకుతో అనుసంధానం ఉండాలనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు బ్యాంకు మేనేజర్ వర్జిల్ జాన్ తెలిపారు. దాదాపుగా 150 మందికి జీరో అకౌంట్ ఓపెన్ చేశామని, 50 మందికి పైగా ఫిక్స్డ్ డిపాజిట్లు చేశామన్నారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ విష్ణుతేజనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని పెంచాలి

**కోడుమూరు,జనవరి 19, ప్రభాతవార్త** : రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న జగనన్న కాలనీ నిర్మాణ వ్యయాలకు ఇస్తున్న నిధులను పెంచాలని కోరుతూ గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడపత్రికలను విడుదల చేశారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలకు ఇస్తున్న నిధులు ఏ మాత్రం చాలవని, ఈ నిధులతో నిర్మాణాలు చేపడితే లబ్ధిదారులు అప్పుల పాలు కావాల్సి వస్తోందని, అందుకే లబ్ధిదారుల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ రెండు నెలల పాటు దశలవారిగా పోరాటాలు సాగిస్తుందని మండల సిపిఐ కార్యదర్శి హమాలి రాజు తెలిపారు. అంతేగాక లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన స్థలాలు ఇవ్వాలని, నివాస యోగ్యంగా లేని స్థలాలను ఇస్తే వాటిలో నిర్మాణాలు చేపట్టలేరన్నారు. ప్రభుత్వం ఈ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారుల సంక్షేమం కోసం పోరుబాట నిర్వహిస్తున్నామని, ఈ పోరాటాల పటిమకు లబ్ధిదారులు బాసటగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ అధ్యక్షుడు గిడ్డయ్య, స్థానిక నాయకులు రాముడు, బజారి,మధు,భాష,శివుడు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి19, ప్రభాతవార్త** : లోక కల్యాణంకోసం దేవస్థానం గురువారం నాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒక్కోరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరి తీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## నిబంధనలు పాటించి బాధ్యత వహించాలి




రోడ్‌సేఫ్టీకి సంబంధించిన కరపత్రాలను విడుదల చేస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

**ఆదోనిటౌన్, జనవరి19, ప్రభాతవార్త ;** రోడ్డుపై వెళ్లే వాహనదారులు నిబంధనలు పాటించి బాధ్యతతో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చాలని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ సూచించారు. ఈ మేరకు గురువారం ఆర్టీఓ కార్యాలయంలో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఆర్టీఓ శివారెడ్డి పాల్గొని రోడ్డు సేఫ్టీకి సంబంధించిన సూచనలు, జాగ్రత్తలపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బడి బస్సుల్లో ముఖ్యంగా డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముందుగా బస్‌ను ప్రత్యేకంగా పరిశీలించిన అనంతరం బస్సు ఎక్కి విద్యార్థులను పాఠశాలకు తీసుకొచ్చి సాయంత్రం వారి ఇంటి వద్దకు చేర్చాలన్నారు. ఆర్టీఓ శివారెడ్డి మాట్లాడుతూ చాలా ఎక్కువశాతం టూవీలర్ బైకుల ద్వారానే ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతిఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రాణాని కన్నా ఏదీ ముఖ్యం కాదని తెలుసుకుని, తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని రోడ్డుపై జాగ్రత్తగా నడపాలన్నారు. అలాగే కారు నడిపేవారు సీటు బెల్టును పెట్టుకోవాలన్నారు. ఆటో నడిపేవారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ఒకవేళ ఎక్కించుకుంటే ప్రమాదాలు జరిగితే ఎంతోమందికి ప్రాణనష్టం జరుగుతుందన్నారు. యువత మద్యం సేవించడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం ఎక్కువగా ఉందన్నారు. డివిజన్‌లో రూరల్ వైపు వెళ్తే ఎక్కువశాతం సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ ద్విచక్ర వాహనాలు, బస్సులు, కారు వారు నడుపుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమని చెప్పారు. ఇలా చేయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి, అసిస్టెంట్ ఎంవీఐ సుధాకర్‌రెడ్డి, వైద్యుడు శ్రీపతి, ఆయా వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యుడు శ్రీపతి వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఆర్టీఓ అధికారులు కంటి అద్దాలను అందజేశారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన వెంకన్న భక్తుడు



**కోడుమూరు,జనవరి 19, ప్రభాతవార్త** : కోడుమూరు పట్టణంలో నిర్మితమవుతున్న శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయనిర్మాణాలకు రిటైర్డు ఉద్యోగి కె.దక్షణామూర్తి రూ.2లక్షల 16వేల రూపాయలను ఆలయ కమిటి చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డికి అందించారు. తిరుపతిలో గత 35 ఏళ్ల పాటు ఇరిగేషన్ శాఖలో పనిచేస్తూ వివిధ హోదాలలో ఉద్యోగ బాధ్యతలను నిర్వహించాడు. చిన్నప్పటి నుంచి దక్షణామూర్తికి కలియుగ ఆరాధ్యదేవుడు శ్రీవెంకన్న అంటేఅపారమైన భక్తి బావాలతో ఆ దేవదేవుని కొలుస్తూవస్తున్నాడు. ఆ కరుణామయుని ఆశీస్సులతో ఒక పక్క ఉద్యోగం చేసుకుంటూ మరో పక్క శ్రీవెంకన్న సన్నిధిలో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వచ్చాడు. ప్రస్తుతం ఆయన పదవీ విరమణ తరువాత స్వంత గ్రామమైన చనుగొండ్ల గ్రామానికి చెందినప్పటికీ, స్థిర నివాసం కోడుమూరులో ఏర్పాటు చేసుకున్నాడు. శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తనకు ఇద్దరు సంతానం కలిగారని, వారు కూడా దేవుని కృపతో మంచిగా జీవితాలను గడుపుతున్నారని వెంకన్న భక్తుడు ధక్షణామూర్తి స్థానిక ప్రభాతవార్తతో తన జ్ఞాపకాలను పంచుకున్నాడు. ఇదే జీవితం గడుపుతూ చివరి క్షణం వరకు వెంకన్న కృపకు పాత్రుడిగా ఉంటున్నానని చెప్పుకొచ్చాడు.

## హెచ్‌ఓడిఎస్‌తో సమీక్ష సమావేశం



**కర్నూలు క్రైమ్,జనవరి,19,ప్రభాతవార్త** : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్లో జరిగిన వివిధ విభాగాల హెచ్‌ఓడిఎస్ మరియు ఏపీఎంఐడిసి ఇంజనీర్లతో ఎల్‌యంఓ లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ పై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆడిషనల్ డిఎంఈ సూపరిటెండెంట్ నారేంద్రనాథ్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలోని పలు విభాగాలకు ఎల్‌యంఓ లిక్విడ్ మెడికల్ రీ డిస్ట్రిబ్యూషన్ చేయన్నుట్లు తెలిపారు.లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ స్విచ్ ఓవర్ కోసం ఎపిఎంఎస్ఐడిసి చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కమిటీ పరిశీలిస్తుంది.ఆసుపత్రిలోని ఆక్సిజన్ షిఫ్టింగ్ చేసే సమయంలో పేషెంట్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆక్సిజన్ మరమ్మత్తులు కోసం ఎపిఎంఎస్ఐడిసి స్విచ్ ఓవర్ కోసం సిద్ధమైన తర్వాత వ్యాయామం చేసే సమయం మరియు తేది నిర్ణయించనున్నట్లు తెలిపారు.లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ ప్లాంట్‌ను మార్చడం ఆక్సిజన్ పైప్‌లైన్‌ల పునఃపంపిణీ చేయన్నుట్లు తెలిపారు.ఆసుపత్రిలోని వివిధ విభాగాల హెచ్‌ఓడిఎస్ ల పలు అభిప్రాయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటి సూపరిటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి సిఎస్‌ఆర్‌ఎంఓ డా.వెంకటేశ్వరరావు వివిధ విభాగాల హెచ్‌ఓడిఎస్ అనస్తీసియా హెచ్ డా.కొండారెడ్డి మొదలగు వారు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్‌పురం సచివాలయ మండల కన్వినర్‌గా ఆర్ హనుమంతు



**తుగ్గలి,జనవరి 19,ప్రభాతవార్త** : మండల పరిధిలోని శభాష్‌పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్ హనుమంతు సచివాలయ మండల కన్వినర్‌గా ఎంపికయ్యారు. దీంతో గురువారం శభాష్‌పురం సచివాలయంలో ఆ గ్రామ సర్పంచ్ పుష్పావతి ఆద్వర్యంలో ఉద్యోగులు,వాలంటరీలు ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ సచివాలయ కన్వినర్లుగా ఎంపికైన శ్రీనివాసులు,రేవతిలను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా సచివాలయ మండల కన్వినర్ ఆర్ హనుమంతు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తనపై నమ్మకంతో సచివాలయ మండల కన్వినర్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దీంతో ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ ఎమ్మెల్యేకు విధేయుడుగా ఉంటానని అలాగే ఎమ్మెల్యే సూచన,సలహాల మేరకు ప్రతి గ్రామంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రామాంజనేయులు,సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి



**హాలహర్వి,జనవరి 19,ప్రభాతవార్త** : బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలహర్వి బ్రాంచ్ నిట్రవట్టి గ్రామం నందు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు,నాబార్డు వారి ఆద్వర్యంలో ప్రతిఒక్కరు బ్యాంకు డిపాజిట్లు చేసుకోవాలని బ్యాంకు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. అలాగే ప్రధానమంత్రి జన్‌ధన్ భీమా యోజన పథకాలు నగదు రహిత లావాదేవీలు ప్రతిఒక్కరు కూడా రూపే కార్డును వినియోగించాలన్నారు. బ్యాంకులో హౌసింగ్ లోన్,ట్రాక్టర్లలో బంగారంపైన రుణాలు,ఎస్‌హెచ్‌జి లోన్స్ క్రాప్‌లోన్ ప్రతిఒక్కరు కూడా పొంది సకాలంలో చెల్లించాలని బ్యాంకులో గుర్తింపు పొందాలన్నారు. కెవిఎస్ రూరల్ మీడియా కళాసంస్థ రమణ శశి,కళాజాత టీం పాటల ద్వారా మాటల ద్వారా మ్యాజిక్ రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జగదీశ్వర్‌రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ అనిల్,యామినేటర్ గాదిలింగప్ప,పొదుపు మహిళలు,రైతులు పాల్గొన్నారు.

## మహా ధర్నాను జయప్రదం చేయండి



**మంత్రాలయం,జనవరి 19,ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు అనే సంక్షేమ పథకంలో ప్రస్తుతం లబ్దిదారులకు ఇస్తున్న రూ.1.80 లక్షలకు బదులుగా రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 22వ తారీఖున విజయవాడలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మంత్రాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలలో మౌళిక వసతులు కల్పించాలని కోరారు.వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలన్నారు. గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సిమెంట్,ఇసుక,స్టీలు ఎప్పటికప్పుడు లబ్దిదారులకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ మండల కార్యదర్శి మహమ్మద్ హనీఫ్,సహాయ కార్యదర్శి హనుమంతు,నాగేష్,మహాదేవ, మహమ్మద్,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనలో యువత పాత్ర కీలకం

**- అధికారులతో కేంద్ర టీం**

**- సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ ఆర్ఎం షేక్**



సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**ఆదోనిటౌన్, జనవరి19, ప్రభాతవార్త ;** నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు రాజేష్‌శుక్ల ఆదేశాల మేరకు సౌత్ ఇండియా కో ఆర్డినేటర్ శ్రీమతి ఆర్ఎం షేక్, మహారాష్ట్ర మహబూబ్‌బాషా, ఏపీ ఇన్‌చార్జి మాదుగుండు ఈరన్న, ఏపీ వైస్ చైర్మన్ బి.మంజునాథ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాలిటిక్స్ ప్రో గద్వాల తాహెర్‌హుసేన్, కర్నూలు జిల్లా నేషనల్ యాంటీ కరప్షన్ ప్రెసిడెంట్ చాయా వీరేష్ ఆదోనిలోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసనాయక్, ఎంసీహెచ్ ఇన్‌చార్జి మాధవిలత, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్న ప్రముఖులను కలిసి శాలువాతో జాతీయ నాయకులతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సౌత్‌ఇండియా కో ఆర్డినేటర్ ఆర్ఎం షేక్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలనలో యువతతో పాటు అధికారులు కూడా సహకరించాలన్నారు. అవినీతిరహిత భారతదేశం ఏర్పాటు కోసం జాతీయ అధ్యక్షులు రాజేష్ శుక్లాజి నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. ప్రతిఒక్కరూ అవినీతి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలనలో యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. అవినీతి నిర్మూలనకు యువతతో పాటు పాత్రికేయులు కూడా సహకారం అందించాలన్నారు.

## పిరమిడ్ ధ్యాన కేంద్రానికై తహసీల్దార్‌కు వినతి



**మిడుతూరు, జనవరి19, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామ పరిధిలో పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏర్పాటుకై స్థలం కేటాయించాలంటూ పిరమిడ్ సంస్థ ప్రెసిడెంట్ సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ శివరాజు, సెక్రటరీ శరత్‌కుమార్‌లు తహసీల్దార్ సిరాజుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం నందికొట్కూరు పట్టణంలో అద్దె భవనంలో ధ్యానం చేసుకుంటున్నామని, దీనికి ప్రాధాన్యత పెరగడంతో స్థల ప్రభావం ఏర్పడిందని, ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న నాగలూటి గ్రామ పరిధిలో స్థలం కేటాయించాలని, నాగలూటి గ్రామ సర్పంచ్ ఉషారాణి కూడా స్థలం కేటాయింపుకు ఆమోదం తెలిపారని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామని తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, ఉప మండల అధ్యక్షుడు తుపాలకుల నభిరసూల్, చిన్న పుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు రైతులు సహకరించండి-తహశీల్దార్ రాజేశ్వరి



కలుగోట్లలో భూసర్వేను పరిశీలిస్తున్న మండల తహశీల్దార్ రాజేశ్వరితో సర్వేయర్ హేమంత్‌రెడ్డి

**వెల్దుర్తి,జనవరి19,ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని మండల తహశీల్దార్ పి.రాజేశ్వరి అన్నారు.మండలంలోని కలుగోట్ల గ్రామ సచివాలయాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.ప్రతిరోజు మధ్యాహ్నం 3గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.గ్రామ సమీపంలో జరుగుతున్న భూముల రీ సర్వేను ఆమె మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూసిబ్బంది సర్వేయర్ మీ గ్రామాల్లోని పొలాల్లో సర్వేకు వచ్చిన సమయంలో మీరు అందుబాటులో ఉండి మీ పొలం పాస్‌బుక్,ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు మొబైల్‌నెంబర్,ఫోటోను ఇవ్వాలన్నారు.భూములకు సంబంధించిన సమస్యలన్నీ ఈ భూసర్వేతో పరిష్కారమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,సచివాలయం సిబ్బంది,గ్రామ సర్వేయర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నియంత్రణకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు....



**కర్నూలు క్రైమ్,జనవరి,19,ప్రభాతవార్త** :- 34 వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవా స్వచ్ఛత పక్వాడ 2023 సందర్భంగా జనవరి 18 తేది నుండి 24వ తేది వరకు కర్నూలు రోడ్డు రవాణా శాఖ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా కలిసి జిల్లా పోలీసు కార్యాలయం పరేడ్ మైదానం నుండి కర్నూలు పట్టణంలో రోడ్డు భద్రత పై అవగాహనకు హెల్మెట్ ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరైయ్యారు.ఈ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి కంట్రోల రూమ్ రాజ్ విహార్ కలెక్టరేట్ సి క్యాంపు సెంటర్ బిర్లా గేటు బంగారు పేట కిడ్స్ వరల్డ్ మిదుగా తిరిగి జిల్లా పోలీసు కార్యాలయంకు చేరుకుంది. ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతిఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.హెల్మెంట్ రక్షణ కవచం లాంటిదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని లేకపోతే ఎంవిసి మాక్టు ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.సురక్షింతంగా గమ్యాలను చేరుకోవాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు రహదారి భద్రత ట్రాఫిక్ రూల్స్ గురించి తెలియజేయాలన్నారు.యువత అత్యుత్యాహంతో అతివేగంగా వాహనాలను డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల బారిన పడకూదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ఫోన్లో మాట్లాడుతూ డ్రైవ్ చేయకుండా పరిమితికి మించి ప్రయాణికులు వాహనాల్లో వెళ్ళ కుండా పలు జాగ్రత్తలు చేపడితే దాదాపు రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఉప రవాణా కమిషనర్ కె శ్రీధర్ రిజినల్ ట్రాన్స్ పోర్టు ఆఫీసర్ రమేష్ ట్రాఫిక్ డిఎస్పీలు నాగభూషణం పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో యోగి వేమన జయంతి



**వెల్దుర్తి,జనవరి19,ప్రభాతవార్త** : స్థానిక శాఖ గ్రంథాలయంలో గురువారం యోగి వేమన జయంతి వేడుకలు గ్రంథాలయాధికారిణి కవితబాయి అధ్యక్షతన నిర్వహించారు.యోగి వేమన చిత్రపటానికి ఆమె ఎంపిపిఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాషతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు.విద్యార్థులకు వేమన పద్యాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.వేమన పద్యాలు సమాజంలో మంచి చెడులను తెలియపరచి మనుషుల్లో మార్పు తీసుకువచ్చాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలని జిఓ విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా జర్నలిస్టు కాలనీలోని అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యన్నదానానికి గ్రంథాలయాధికారిణి తమ వంతుగా రూ.1 వెయ్యి రుపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన నాగసుదర్శన్‌రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకవి యోగివేమన జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

**నంద్యాల విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** విశ్వకవి యోగివేమన సమాజానికి అందించిన పద్యములు వెలకట్టలేనివి అని ఆయన జన్మదినాన్ని స్మరించుకోవడం మనమందరం మహాభాగ్యంగా కొనియాడాల్సిన అవసరం ఉందని డిఆర్వో పుల్లయ్య, డిఐపిఆర్ఓ జయరావు, డిపిఆర్ఓ మల్లిఖార్జునలు డిఇఓ కార్యాలయంలో విద్యాశాఖాధికారి అనురాధనలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి ప్రజా కవి, విశ్వకవి అయిన యోగివేమన 391 జన్మదినాన్ని పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. కలెక్టరేట్ కార్యాలయంలో, డిఇఓ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళ్లు అర్పించారు. వేమన పద్యాలు అంటే చెవులు నిక్కపుడుచుకునేలాగ, వినసొంపుగా ఉంటాయని ఆ పద్యాల్లోని తియ్యదనం, మాధుర్యం ఎంతో గొప్పవని కొనియాడారు. ప్రతి వేమన పద్యం సమాజంలోని మంచి చేడులతో పాటు ఉపయుక్తకరంగా ఉండేవిధంగా మానవులలో అంతర్గతంగా దాగివున్న మనసత్వాన్ని పద్యాల రూపంలో రచించి నేటి సమాజానికి ఉపయోగపడే పద్యాలు రాశారని కొనియాడారు. నేటి యువతరం కూడ వారి ఆశయాలను, పద్యాలను కంఠస్థం చేసి అందులో వున్న నీతిని గ్రహించాలని వారు కోరారు. కార్యక్రమంలో డిఇఓ కార్యాలయ సిబ్బంది ఎడి గోపాల్, లక్కెనాయక్, కైజర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి19, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామపూ జలు, స్వామి వారికి సహస్రనామార్చన జరిపించబడింది. చివరగా ఊయల సేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## మండలంలో కొనసాగుతున్న వలసలు



గుంటూరుకు వలస వెళుతున్న కూలీలు

**:-మాధవరం నుండి మూడు వాహనాల్లో గుంటూరుకు వలస**

**మంత్రాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో వలసలు జోరందుకున్నాయి. ముఖ్యంగా గత వారం రోజులుగా నుండి ప్రతి గ్రామంనుండి ప్రజలు వలసలు వెళుతున్నారు. ఇప్పటికే కల్లుదేవకుంట, చిలకలడోణ, రచ్చుమర్రి. మాలపల్లి, సూగూరు, బూదూరు తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వలసలు వెళ్ళారు. గురువారం ఒక్కరోజే మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మూడు వాహనాల్లో సుమారు 300 కుటుంబాలు గుంటూరు పట్టణానికి మిరప పొలంలో పనులు చేయడానికి వలస వెళ్ళారు. స్థానికంగా ఉపాధి లేకపోవడంతోనే వలస వెళుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలుతెలిపారు. కన్నతల్లి లాంటి ఊరును వదలి, ఇంటికి తాళాలు వేసి సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నట్లు ప్రజలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ వలసలు కొనసాగుతున్నా వలసల నివారణకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

## ముఖ్యమంత్రి ఆర్ఎఫ్ పేదలపాలిట వెలుగులు -ఎమ్మెల్యే



చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

**నంద్యాల క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:** వైద్యచికిత్సకు నోచుకొని నిరుపేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వెలుగులు నింపుతుందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ఏటా కోట్లు వెచ్చించి పేదలకు చెక్కుల ద్వారా పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. గురువారం ఎమ్మెల్యే స్వగృహంలో 13 మంది లబ్దిదారులకు రూ.13 లక్షల చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఎస్ఎన్ సల్మాకు చెవి వెనుకభాగంలో ఆపరేషన్ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్దిపొందారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు కిందకు రాని వైద్యానికి ఈపథకం అపన్నహస్తంలా నిలుస్తుందని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలు తమ వైద్యఖర్చులకు ఇబ్బందిపడుతున్న ఎంతోమందికి ఈ పథకం ద్వారా ప్రాణాలు కాపాడుతుందని ఎంతో ఘనచరిత్ర కలిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆదిరెడ్డి, సర్పంచులు, సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వైసీపీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



**జూపాడుబంగ్లా, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలోని సచివాలయాన్ని గురువారం తహసిల్దార్ పుల్లయ్యయాదవ్ అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన రికార్డులను, హాజర శాతాన్ని పరిశీలించారు. సిబ్బంది సమపాలన పాటించాలని, అలాగే సచివాలయ పరిధిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలని, అందరు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు గవర్నర్ పర్యటన షెడ్యూల్ ఇలా

**నంద్యాల విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ శుక్రవారం నంద్యాల జిల్లా పర్యటనకు రానున్నారు. పాణ్యం మండలం నెరవాడ మెట్టవద్ద ఉన్న ఏపీ ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాలలో గిరిజనులతో ముఖాముఖీ సమావేశాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించారు. గవర్నర్ 20వ తేది ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 10.40 గంటలకు ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం గుండా పాణ్యం మండలం నెరవాడ మెట్ట వద్ద ఉన్న గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలకు 11.20 గంటలకు చేరుకుంటారు. 11.30 గంటల నుంచి 12.55 గంటల వరకు గిరిజనులతో ముఖా ముఖీ కార్య క్రమం ఉంటుంది. 1.15 నుంచి 2 గంటలకు నంద్యాల ఆర్అండ్‌బి గేస్ట్‌హౌస్‌లో భోజన ఏర్పాట్లు ఉంటాయి. 2.40 గంటలు కర్నూలు దగ్గర ఉన్న ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. పోలీసులు, ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు.

## మే 10 వరకు రైతులకు సాగునీరు ఇవ్వాలి -మాజీ ఎమ్మెల్యే బుడ్డా

- ఎమ్మెల్యే శిల్పా జమ్మిక్కులతో రైతులను మోసం చేస్తున్నారు

-తెలుగు గంగ అధికారులకు వినతి పత్రం



డి.ఇ.కి వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే

**వెలుగోడు, జనవరి 19, ప్రభాతవార్త:** మే నెల 10వ తేద వరకు తెలుగు గంగా రిజర్వాయర్ కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు చివరి ఆకట్టు వరకు సాగునీరు అంధించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరు, వెలుగోడు, బండి ఆత్మకూరు, మహానంది రైతులతో కలిసి తెలుగు గంగా డి.ఇ.రమేష్‌బాపూజీ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి జిమ్మిక్కులతో రైతులను మోసం చేస్తున్నారని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలుగు గంగా జలాశయంలో 12 టి.యం.సి.ల నీరు నిలువ ఉన్న రైతులకు సాగునీరు అంధించడంలో అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తన హాయాంలో నీటిని వృధా చేయకూడదనే ఉద్దేశ్యంతో సున్నా కి.మీ.నుండి 18వ కి.మీ.వరకు లైనింగ్ పనులను ప్రభుత్వం నుండి మంజూరు చేయించుకుంటే ఆనాడు ప్రతి పక్షంలో ఉన్న శిల్పా కమీషన్ల కోసం మంజూరు చేయించుకున్నారని ఆరోపించి అప్పటి టెండర్లను రద్దు చేయించి మరల టెండర్లను వేసి కమీషన్లను తీసుకుంటున్నది ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు. రైతుల పంటలకు సాగునీరు అంధించడానికి చేతకాకపోతే తప్పుకుంటే తాము పోరాడి ప్రతిరైతుకు సాగునీరు అంధించేలా చూస్తామన్నారు. జలాశంలో సమృద్ధిగా సాగు నీరు ఉన్న నంద్యాల జిల్లా రైతులకు అన్యాయం చేస్తు కడపకు నీరు తరలిస్తామంటే చూస్తు ఊరుకోమన్నారు. గంగా అధికారులు రిజర్వాయర్ నుండి 15 రోజులు నీటిని విడుదల చేసి 15 రోజులు నిలుపుదల చేస్తామంటే రైతులు పంటలు పండించుకోవం కష్టమవుతుందన్నారు. జలాశయం నుండి నిరంతరం 700క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే రైతులందరు పంటలు పండించుకునేందుకు వీలు అవవుతుందన్నారు. ఈ విషయమై తాను తెలుగు గంగా ఎస్పీని, జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతులకు నీటి విడుదలపై చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నారపు శేషిరెడ్డి, బన్నూరు రామలింగారెడ్డి, నరేష్‌రెడ్డి, మొల్లా అబ్దుల్, కలాం, మొమిన్రసూల్, రామనాఉడు, కలీలుల్లాఖాన్, అమీర్‌హాంజ, రమణారెడ్డి, భూపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు

-9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషులో చిన్న చిన్న పదాలు కూడ చెప్పలేదా?

-చాపిరేవుల జడ్పీహైస్కూల్ అకస్మీక తనిఖీచేసిన డిఇఓ



విద్యార్థినిని చదివిస్తున్న డిఇఓ

**నంద్యాల విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిగా విద్యావ్యవస్థ పనితీరు ఉందనడానికి ఈనిదర్శనం ఏర్పడింది. రాష్ట్ర విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌ప్రకాష్ ప్రతిపాఠశాలను అధికారులు అకస్మిక తనిఖీలు చేపట్టాలని విద్యార్థులకు సంబంధించిన జ్ఞానాన్ని నోటుపుస్తకాల రూపంలో చూడాలని, వారిని చదివించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ గురువారం నంద్యాలకు కూతవేటు దూరంలో ఉన్న చాపిరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో వివిధ తరగతుల విద్యార్థుల పఠనా సామార్థ్యాలను పరిశీలించారు. 9,10 తరగతుల్లో కొంత మంది విద్యార్థులు ఇంగ్లీషు సబ్జెక్టు నందు చిన్న చిన్న పదాలు కూడ చదవడంలో విఫలమవడంతో ఉపాధ్యాయురాలిపై అగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఇంగ్లీషు ఉపాధ్యాయురాలికి అక్కడికక్కడే షోకాజ్ నోటీసులు జారీచేశారు. ఉన్నత తరగతుల విద్యార్థులు కూడ చిన్న చిన్న పదాలు గుర్తుపట్టలేకపోవడం, చదవలేకపోవడం ఆమె ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఉపాధ్యాయులందరు అంకిత భావంతో పనిచేయాలని పాఠశాల విద్యార్థులను తమ పిల్లలుగా భావించి బోధన సాగించాలని, మొక్కుబడిగా కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. పాఠశాల విధుల పట్ల, బోధన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని వారికి చదువుచెప్పె భవిష్యత్తులో మిమ్ములను చిరకాలం గుర్తించుకుంటారని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

### టిడిపి అఫీసును దౌర్జన్యంగా తొలగించడమే

## ఈసైకో పరిపాలనకు నిదర్శనం

-రాష్ట్ర ప్రజల గుండెల్లో సైకిల్ గుర్తును ఏవరు తొలగించలేరు

-రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి



రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గోవిందనాయుడు

**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త :** గత 25సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ అఫీసు చిరస్థాయిగా ఉన్న గొల్లపూడిలోని ఆ స్థలం ప్రైవేట్ వ్యక్తులదని సాకుచూపించి ఈవైసిపీ ప్రభుత్వం దౌర్జన్యంగా తొలగించడానికి ఏహక్కు అధికారం ఉందని బిసిసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో గోరాదిఘోరంగా ఓడిపోతామనే భయంతో ఇలాంటి అన్యాయాలకు, అక్రమాలకు దిగుతున్నారని అరోపించారు. అయ్యా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గారు ఈ వేదిక ద్వారా మీకు ఒకటే చెబుతున్నాం మీరు టిడిపి అఫీసులను తొలగించవచ్చు, బ్యానర్లను తొలగించవచ్చు, పేర్లను మార్చవచ్చు, కార్యకర్తలపై కేసులు పెట్టవచ్చు, జైలుకు పంపవచ్చు కానీ ఈసారి రాష్ట్ర ప్రజల గుండెల్లో ఉన్న సైకిల్‌గుర్తును ఏవరు తొలగించలేరని పేర్కొన్నారు. అధికారులు కూడ ప్రభుత్వానికి వత్తాసు పలకడం తగదన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏవరు తప్పించుకోలేరని పేర్కొన్నారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంపై 95 శాతం ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు సభలకు వస్తున్న అదరణ చూసి ప్రభు త్వానికి భయం పట్టుకుందని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టిడి పి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని పేర్కొన్నా రు. టిడిపి

## పద్య పఠనములో అణి ముత్యము



**కోవెలకుంట్ల, జనవరి19, ప్రభాతవార్త :** యోగి వేమన పద్య పఠనములో మేటిగా నిలిచి రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చిన కోవెలకుంట్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ మందుల సూర్యధరణిని యంయల్ఎ రఘునాదరెడ్డి సన్మానించారు. ఇటీవల ప్రొద్దుటూరు రెడ్డి జనసంగ్ అద్వర్యంలో ప్రొద్దుటూరులో రాష్ట్ర స్థాయి యోగి వేమన పద్యాల పోటీలు నిర్వహించారు ఇందులో కోవెలకుంట్ల పట్టణంలోని బాలికల ఉన్న పాటశాల్లో 7వ తరగతి చదువుతున్న మందుల సూర్యధరణి పాల్గొని పద్యాలను అలపించారు అందుఅ బాలికకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లబించింది. దీనితో బాలికను మైదుకూరు ఎంఎల్ఎ శెట్టిపల్లిరఘునాదరెడ్డి శాలువ కప్పి సన్మానించి రూ 10000నగదును అయన అందించారు. అలాగే ప్రసంశాపత్రమును కూడా ఇచ్చారని పాఠశాల ప్రదానోపాద్యాయురాలు అరుణకుమారి చెప్పారు. చిన్న వయస్సులో ఇంత ఘనత సాదించిన సూర్యదరణి ని పాఠశాలు ఉపాద్యాయులు అబినందించారు.

## కెసికి ఎందుకు నీళ్లు ఇవ్వరు?

-రాయలసీమ ఈదుస్థితికి కారకులేవరు -మాజీ ఎంపీ గంగుల



మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి

**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త:** రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల కోసం అనాడు ప్రధానమంత్రి పివి నరసింహారావు జోక్యంతో ఎన్నో పనులు చేపట్టి అభివృద్ధి సాధించామని ఈనాడు కెసి కెనాల్‌కు నీళ్ల ఎందుకు ఇవ్వడం లేదంటూ మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టులో ఉన్న నీటివాటను రాయలసీమ ప్రాంతానికి దక్కకుండా విద్యుత్ సరఫరా కోసం కిందకు వదలడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు. గతంలో కెసి కాల్వ కింద, తెలుగుగంగ కింద గాలేరు నగరి, సిద్దేశ్వరం, ఆలగనూరు, వెలుగోడు రిజర్వాయర్‌ల కింద రెండు పంటలు వేసుకునేవారని రైతులు ఆనందంతో ఉండేవారని పేర్కొన్నారు. శ్రీశైలంలోని నీటివాట బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం రాయలసీమకు కేటాయించాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా వెలుగొందాలంటే ఈనాటి పాలకులు ఈప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఇప్పటికే రైతులకు గిట్టుబాటు ధరలేక, పెట్టినపెట్టుబడి రాక అవస్థలు పడుతున్నారని రైతు సంక్షేమం కోసం ప్రతిరాజకీయ నాయకుడు పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌కేంద్రాలు ఉన్నప్పటికి శ్రీశైలం ప్రాజెక్టు నీటిని విద్యుత్‌కోసం వాడుకోవడం దారుణమన్నారు. డిసెంబరులో సైతం వర్షాలు కురిశాయని జనవరి మొదటి వారంలోనే కెసి కాల్వ ఎండిపోయిందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి బ్రతికున్నపుడు సుంకేసుల రిజర్వాయర్‌లో 7 టిఎంసిల నీటిని అబ్దులాపురంలో 3 టిఎంసిల నీటిని నిల్వకు ఆయన అంగీకరించారని పేర్కొన్నారు. ఈప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ముస్లీం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**మిడుతూరు, జనవరి19, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామంలో మేనేజర్ మినిస్టరీస్ సాదర్ యాకోబు సేవాసంస్థ వారి సహకారంతో పేద ముస్లీం మహిళలకు ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ప్రోత్సాహంతో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఉషారాణి, సింగిల్ విండో చైర్మన్ నాగతులసిరెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్ చేతులమీదుగా కుట్టు మిషన్‌లను పంపిణీ చేశారు. సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సదర్‌యాకోబును గ్రామపెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, చిన్నపుల్లారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కరీంలు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీకే దక్కింది



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, జనవరి19, ప్రభాతవార్త ;** పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి అయిన వెంటనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందజేశారని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 3వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలనీవాసుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుఽ్నారు. ఆప్యాయంగా అవ్వాతాత, అక్కాచెల్లమ్మ అంటూ పలకరించి పథకాలు వచ్చాయాలేదా, పథకాలు రాకుంటే తనకు తెలియజేయాని సూచించారు. ముందుగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు అభిమానులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి వార్డు ప్రజలు తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు నిధులను మంజూరు చేసి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి నవరత్నాలు అందేలా చూస్తూ నిరుపేదలకు పథకాలను అందజేయడమే సీఎం ఉద్దేశ్యమన్నారు. ఎవరికి అందాయో లేదో తెలుసుకోవడానికే సీఎం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు, నాడు నేడు పనులు, విద్యాదీవెన, వసతి తదితర పథకాలను మూడేళ్లలోనే 90 శాతానికి పైగా ప్రవేశపెట్టి అందించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంతి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా, ఆయా కార్పొరేషన్ డైరెక్టర్‌లు రేణుక, మంజుల, మురళీరెడ్డి, కామాక్షి తిమ్మప్ప, సలీం, మస్తాన్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, నాయకులు కిషోర్, రామలింగేశ్వరయాదవ్, లాల్‌బాషా, సుధాకర్, శ్రీలక్ష్మి, సురేష్, ఇబ్రహీం, దేవదాసు, మహేశ్వరి, తాయన్న, దస్తగిరి, ఈరన్న, బ్యాంకు మల్లి, రహీం, సచివాలయ వాలంటీర్లు, అడ్మిన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జోగుళాంబ వార్షిక బ్రహ్మోత్సవాలు

కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం

**కర్నూలు, జనవరి 19, ప్రభాతవార్త :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తు ఆలయ చైర్మెన్, ఇఓ, ప్రధాన అర్చకులు గురువారం కలెక్టర్ కోటేశ్వర రావు, ఎస్పీ సిద్దార్థ కౌశల్, ఎంపీ సంజీవ్ కుమా, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని కలిశారు. ఈ మేరకు జోగుళాం ఆలయ ఇఓ పురేందర్ కుమార్ , చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ ముఖ్య అర్చకులు ఆనంద్ శర్మ లు కలసి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ప్రసాదాలను శేష వస్త్రాలను అందజేశారు. ఈనెల 22 నుంచి 26వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని 26వ తేదీ వసంత పంచమి సందర్భంగా జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుందని, జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవాలని కోరుతూ ఆహ్వాన పత్రికలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

## అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు



రోడ్డ ప్రక్కన వెలుస్తున్న నిర్మాణ కట్టడం

**శ్రీశైలంప్రాజేక్టు, జనవరి19, ప్రభాతవార్త :** శ్రీశైలంప్రాజేక్టు, సుండిపెంట కాలనీలో కబ్జాలు, భూ దందాలు, అనుమతులు లేని అక్రమ కట్టాడాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. సుండిపెంట కాలనీ అంత జలవనరులశాఖ పర్యవేక్షణలో ఉంది. కాగా సుండిపెంట కాలనీలో బస్టాండు మొయిన్ బజార్‌లో జలవనరులశాఖ అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలు విచ్చల విడిగా సాగిపోతున్నాయి. అక్రమ కట్టడాలతో ప్రదాన వీదులన్ని కుచించుకోని పోతున్నాయి. నిర్మాణ ప్రక్రియలో ప్రదాన రోడ్లపైనే కంకర, ఇసుక, వాహనాల రాకపోలతో కాలనీ ప్రజలు ఇబ్బందులు గురిఅవుతున్నారు. అక్రమ కట్టడాల వద్ద పాధచారులకు ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయోనని భయం గుప్పిట్లో కాలనీ ప్రజలు బీతిల్లుతున్నారు. కట్టడాల యజమానులు తమకేమి పట్టదనట్లుగా వ్యవహిరించే తీరు కాలనీ ప్రజల్లో విమర్శలు వెల్లవేత్తుతున్నాయి. ఇటువంటి కట్టడాలను నిలువరించాల్సిన జలవనరులశాఖ ఆదికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తు పోతున్నారనే మిమర్శలు కూడా లేకపోలేదు. ఈ నేఫధ్యాంలోనే అనుమతులు లేకుండా దర్జాగా భవంతులకు పునాదులు వేసిన యజమానులు జలవనరులశాఖలో కొందరికి రూకలు పంచినామని ప్రచారం చేయడంతో కాలనీ వాసుల్లో మరింత చర్చజరుగుతుంది. ఈ ప్రచారంలోనే తెరవేనుక జలవనరులశాఖలో కొందరు తెరవేనుక ఉండి నడిపిస్తున్నారనే అంశం కాలనీలో పుకార్లు శికార్లు చేస్తున్నాయి. నిర్మాణ కట్టడాలు జరుపుతున్న యజమానులపై జలవనరులశాఖ ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తుందో వెచి చూడాల్సి ఉంది.

## ప్రతి గడపకు జోరుగా..హుషారుగా..



**కోసిగి, జనవరి 19, ప్రభాతవార్త :** కొత్త ఏడాదిలో కొంగొత్త హుషారుతో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్తున్నారు.. ప్రజా సమస్యలను తెలుసుకుంటూనే ప్రభుత్వం అందిస్తున్నటువంటి సహకారాన్ని లబ్దిదారులకు వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్నటువంటి మేలును ప్రతిఒక్కరు గుర్తించుకోవాలని ఎంఎల్ఎ సూచిస్తున్నారు.. గురువారం మండల కేంద్రమైన కోసిగిలోని మూడో సచివాలయ పరిధిలో గల శాంతినగర్, చైతన్యస్కూల్ కాలనీ, పెద్దమసీద్ ప్రాంతాలలో మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఎ పర్యటించారు.. ప్రతి గడపలోనూ మహిళలు ఎంఎల్ఎకు అపూర్వ స్వాగతం పలికి తమ ఆత్మీయతను చాటుకున్నారు.. ఈ సందర్భంగా ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామి, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్‌లతో ప్రతి గడప వద్దకు వెళ్లి కుటుంబంలోని ప్రతి ఒక్కరిని ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆప్యాయంగా పలకరించి నేను మీ బాలనాగిరెడ్డిని.. జగనన్నను అందరూ గుర్తు పెట్టుకోవాలని.. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలిచి జగనన్నతో పాటు తనను నిండు మనస్సుతో ఆశీర్వాదించాలని కోరారు.. జగనన్న అందిస్తున్న సహకారం ప్రజా శ్రేయస్సు కోసం మీరు పడుతున్న తపనా ఆరాటాన్ని ఎప్పటికి మరిచిపోమంటూ ఆయా కుటుంబాల వారు ఎంఎల్ఎకు చెప్పారు.. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రుద్రగౌడ్, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, ఇంజనీర్లు యుగంధర్‌రెడ్డి, షేక్షావలి, నాయకులు నాడిగేని నాగరాజు, జగదీష్‌స్వామి, బసిరెడ్డి, హాజీ ఉస్మాన్, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి దళవాయి మంగమ్మ, హోళగుంద కోసిగయ్య, గ్రామ వాలంటరీలు, సచివాలయ సిబ్బంది, వార్డు కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామిలు అమలు - ఎమ్మెల్యే



మిట్నాల గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా పర్యటన

**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు 95 శాతం పూర్తిచేసి పేద ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల మండలంలోని మిట్నాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలు స్వాగతం పలికారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆగ్రామంలో సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు అదేశాలు జారీచేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు మాయ మాటలు చెప్పడం ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా మాట్లాడుతున్నారని అరోపిచారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏమిచేయలేని చంద్ర బాబు ఇప్పుడు ఏదో చేస్తామని ప్రజలకు తప్పుడు హామిలు ఇస్తున్నారని అరోపించారు. ఎంతమంది కలసి వచ్చినా మేం మాత్రం సింగిల్‌గానే పోటీ చేస్తామని జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోనే మొత్తం జమ అవడంతో లబ్దిదారుల ఆనందానికి అవధులు లేవని వారి ముఖాల్లో వెలుగులు నింపడమే ముఖ్య మంత్రి ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇప్పల రాజశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మహాలక్ష్మమ్మ, వైసీపీ నాయకులు చిన్నతిరుపతిరెడ్డి, బాల్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాష్ట్ర బేస్త కార్పొరేషన్ డైరెక్టరు చంద్రశేఖర్, పోలూరు మహేశ్వర్‌రెడ్డి, సచివాలయసిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల హాస్పటల్, జనవరి 19, ప్రభాతవార్త:** క్రీడలను సాధనచేస్తే వారికి ఉజ్వలభవిష్యత్తు ఉంటుందని గెలుపోటములను సమానంగా తీసుకొని ఓటమి చెందిన వారు మరింత కృషిచేస్తే విజయం వారి ముంగింట ఉంటుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్రస్థాయి శాప్ ఫుట్‌బాల్ లీగ్ ఫేస్-2 ముగింపు కార్యక్రమం జిల్లా క్రీడాకారి సంస్థ అధ్యక్షులు ఎం నరసింహారాజు అధ్వర్యంలో నిర్వహించారు. నంద్యాల ఎస్పీజి క్రీడామైదానంలో ఈపోటీలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్, కోచ్ మహమ్మద్ సిరాజుద్దిన్ వంటి వారు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నంద్యాల్లో నిర్వహించడం గర్వకారణమని, క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. గెలుపొందిన ఫుట్‌బాల్ క్రీడాకారులకు మెడల్స్, షీల్డులు అందజేశారు. మూడవ స్థానం పొందిన కడప జిల్లా జట్టుకు మెడల్స్, కప్‌లు అందజేశారు. రన్నర్ నెల్లూరు జట్టుకు, విన్నర్ వేస్ట్‌గోదావరి ఏలూరు జిల్లాకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.